క్లుప్తంగా

పెద్దనపాడులో ఆధార్ కేంద్రం ఏర్పాటు



ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఎర్రగుంట్ల : మండలంలోని పెద్దనపాడు గ్రామ సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రంను ఏర్పాటు చేశామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ భాగ్యలక్ష్మీ తెలిపారు. గురువారం ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ప్రజలు ఆధార్ కార్డు సమస్యలు ఉంటే వాటిని ఈ కేంద్రానికి వచ్చిన సరి చేసుకోవచ్చన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న వైఎస్ మధురెడ్డి

తొండూరు : మండలంలోని కృష్ణంగారిపల్లెలో గురువారం మినరల్ వాటర్‌ప్లాంట్‌ను తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి ప్రారంభించి మాట్లాడారు. మినరల్ వాటర్‌ప్లాంట్ లేదని ప్రజలు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ విజయశంకర్, కో ఆప్షన్ మెంబర్ ప్రకాష్‌రావు, రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, సురేష్‌రెడి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, మదూర్ సర్పంచ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

పీహెచ్‌సీ తనిఖీ

పెండ్లిమర్రి : మండలంలోని నందిమండలం పీహెచ్‌సీని గురువారం అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వల్లి అకస్మీకంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం నందిమండలం గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. అలాగే జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్యుడు వినయ్‌కుమార్‌రెడ్డి చేపడుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వే చేపడుతూ కుష్ఠు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు రామప్రతాప్, సూపర్ వైజర్ రవీంద్రనాథ్, వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్

చెన్నూరు : రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర హార్టికల్చర్ సలహా మండలి ఉద్యానవన సలహాదారులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం చెన్నూరులోని రైతు భరోసా కేంద్రం–2 ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. అనంతరం వ్యవసాయ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ మండలానికి పంటల బీమా పరిహారం కింద ఖరీఫ్ 2022 సంవత్సరానికి గాను 995 మంది రైతులకు ఒక కోటి 48 లక్షల రూపాయలు అందించారన్నారు. అంతేకాకుండా వరి, పత్తి, ఉల్లి, చీని పంటల రైతులకు పరిహారం అంద చేసినట్లు ఆమె సంబటూరు ప్రసాద్‌రెడ్డికి తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎర్రసాని మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ దిలీప్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జమ్మలమడుగు : జంతువులనుంచి వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండటంతోపాటు వాటి ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహనకలిగి ఉండాలని పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం ప్రపంచ జోనసిస్ డే సందర్భంగా పట్టణంలోని నారాపురస్వామి ఆలయ సమీపంలో ఉన్న పశు సంవర్ధకశాఖ ఆసుపత్రిలో జంతువులనుంచి వచ్చే వ్యాధులపై అవగాహనతోపాటు ఉచిత టీకా వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లులకు, కుక్కలకు టీకాలను వేశారు.

ఘర్షణలో వ్యక్తి మృతి

ఎర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న వీరభాస్కర్‌రెడ్డి, చప్పిడి రెణుకారెడ్డిల మధ్య మాట మాట పెరిగి ఇనుప రాడ్డుతో వీరభాస్కర్‌రెడ్డిపై చప్పిడి రెణుకారెడ్డి దాడి చేసి తలకు బలంగా కొట్టడంతో వీరభాస్కర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడని కొండాపురం సీఐ సుదర్శన్‌ప్రసాద్, ఎస్ఐ సంజీవరెడ్డిలు తెలిపారు. గురువారం రాత్రి కలమల్ల పోలీస్‌స్టేషన్‌లో ముద్దాయి చప్పిడి రెణుకారెడ్డిని అరెస్టు చేసి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తొండూరు మండలంలోని తుమ్మలపల్లె గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి వీరభాస్కర్‌రెడ్డి ఆర్టీపీపీలోని స్టేజీ–1లో సబ్ డివిజన్–11 బాయిలర్ డివిజన్‌లో జేపీఏగా విధులు నిర్వర్తిస్తున్నారు. అతనితో పాటుగా కొండాపురం మండలంలోని కే రామిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన చప్పిడి రెణుకారెడ్డి అనే ఉద్యోగి కూడా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే డ్యూటి విషయంపై ఇరువురు మధ్య మాటామాటా పెరిగి రెణుకారెడ్డి అక్కడే ఉన్న ఇనుపరాడ్డుతో వీరభాస్కర్‌రెడ్డి తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడన్నారు. ఈ సంఘటనపై ఏఈఈ నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కలమల్ల రైల్వేస్టేషన్ సమీపంలో ముద్దాయి చప్పిడి రెణుకారెడ్డిని అరెస్టు చేసినట్లు సీఐ సుదర్శన్‌ప్రసాద్ తెలిపారు. ముద్దాయిని కోర్టు రిమాండు పంపించింది.

జగనన్న సురక్షతో ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు



పులివెందులలో మహిళకు సర్టిఫికెట్‌ను అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



వీరపునాయునిపల్లె : ప్రజలకు ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న నరేన్ రామాంజులురెడ్డి

పులివెందుల టౌన్ : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం కావడంవల్ల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు త్వరగా అందుతాయని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని బయమ్మ తోట వార్డు సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు సంబంధించిన పలు సర్టిఫికెట్లను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో ఆలోచించి జగనన్న సురక్ష కార్యక్రమం తీసుకరావడం జరిగిందన్నారు. ప్రజలకు 342 పలు కుల, ఆదాయ, వివాహ, జనన ధృవీకరణ పత్రాల సర్టిఫికెట్లను ఉచితంగా ప్రజలకు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు కాంతమ్మ, ఖాదర్‌బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని తాళ్లపల్లెలో ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అలాగే చింతలమడుగుపల్లెలో ఎంపీటీసీ పఠాన్ రహమతుల్లా, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఆయన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. అర్హత కలిగి సంక్షేమ ఫలాలు అందని వారి కోసం జగనన్న సురక్ష ద్వారా సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక క్యాంపు లు నిర్వహించి సమస్యలు పరిష్కారంతోపాటు లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ఎల్వీ ప్రసాద్‌రెడ్డి, నాయకులు సోమశేఖరరెడ్డి, కో.ఆప్షన్ మెంబర్ అస్సానయ్య, వార్డు సభ్యులు బాలరాజు, ఉమర్, షామీర్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని మొయిళ్లచెరువు, వెల్దుర్తి సచివాలయాల్లో మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి చింతకొమ్మదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి హాజరై మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమంతో 11 రకాల ధృవీకరణ పత్రాలను ప్రజలకు ఉచితంగా అందజేయడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ హిదాయతుల్లా, గడ్డంవారిపల్లె సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, విశ్వనాథ్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు, స్థానిక నాయకులు వెంకటరెడ్డి, నాగశంబురెడ్డి, రామాంజనేయరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గంగిరెడ్డి, గుర్రయ్య, ప్రజలు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని వెలిదండ్ల సచివాలయ పరిధిలోని వెలిదండ్ల, కర్ణపాపాయపల్లె గ్రామాల్లో గురువారం జరుగుతున్న జగనన్న సురక్ష సర్వేను ఎంపీడీఓ సురేంద్రనాథ్ పరిశీలించి మాట్లాడారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు జగనన్న సురక్షపై తగిన సూచనలు, సలహాలను ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, గ్రామ నాయకులు విశ్వరూప జనార్దన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



వేంపలెలో ప్రజలకు సర్టిఫికెట్‌ను అందిస్తున్న ఎంపీడీఓ, తదితరులు

నేడు బోనాలలో జగనన్న సురక్ష కార్యక్రమం

బోనాల గ్రామ సచివాలయ పరిధిలోని బోనాల, అంకేవానిపల్లె గ్రామాల్లో శుక్రవారం బోనాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : మండలంలోని కొండపేట గ్రామ సచివాలయంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి పాల్గొని ప్రజలకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలను నట్టేట ముంచారన్నారు. అనంతరం రాష్ట్ర హార్టికల్చర్ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో మేలుచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీహెచ్ వెంకటసుబ్బయ్య, జెడ్పీటీసీ దిలీప్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, సర్పంచ్ తుంగా చంద్రశేఖర్ యాదవ్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ దుంప నాగిరెడ్డి, సీనియర్ నాయకులు, గంగులయ్య, పుల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎర్ర సాని నిరంజన్‌రెడ్డి, పి.సి. కేశవరెడ్డి,డి, కిరణ్, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి తెలిపారు. మండలంలోని గొందిపల్లెలో గురువారం జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామ సచివాలయాల ద్వారా 11 రకాలు సర్టిఫికెట్లను ఎలాంటి రుసుము లేకుండా వలంటీర్లు ఇంటి వద్దకు తీసుకుని వస్తారన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రామాంజనేయరెడ్డి, రామగంగిరెడ్డి, నరసింహారెడ్డి, రమణ, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని పెద్దనపాడు గ్రామ సచివాలయంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల తాహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు పాల్గొని ప్రజలకు ధృవీకరన పత్రాలను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఉపమండలాధ్యక్షుడు మల్లు వెంకటమోహన్‌రెడ్డి, పెద్దనపాడు సర్పంచ్ మార్తల ధనలక్ష్మి, వై.కోడూరు గ్రామ సర్పంచ్ వాసుదేవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం. సాంబశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోరాట ధీరుడు బాబు జగ్జీవన్‌రామ్



బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

కమలాపురం : స్వాతంత్ర్య సమర యోధుడు బాబు జగ్జీవన్‌రామ్ పోరాట ధీరుడని, అంటరానివారికి సమానత్వం కల్పించడం కోసం పోరాటం చేశారని జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి తెలిపారు. గురువారం జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. బీహార్‌కు చెందిన బాబు జగ్జీవన్‌రామ్ భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ శాఖల మంత్రిగా వ్యవహరించడమే కాక ఉప ప్రధానిగా కూడా పనిచేశారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలకపాత్ర పోషించాడన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రాంకు ఘన నివాళి :

పులివెందుల రూరల్ : పట్టణంలోని స్థానిక వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం బాబు జగ్జీవన్ రాం వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు సూరి, కోళ్ల భాస్కర్‌ల ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

జమ్మలమడుగు : దళిత బాంధవుడు బాబు జగ్జీవన్‌రామ్ అని మున్సిపల్ వైస్ చైర్మన్ సింగరయ్య తెలిపారు. గురువారం జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రొద్దుటూరు రహదారిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నయ నరసింహులు, చంద్రకుమార్, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



చిన్నచెప్పలి అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్ఓ

కమలాపురం : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంఅండ్‌హెచ్ఓ నాగరాజు తెలిపారు. గురువారం మండలంలోని చిన్న చెప్పలి హెల్త్ సబ్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. సబ్ సెంటర్‌లో ఉన్న సంజీవిని కాల్ సెంటర్‌ను సందర్శించి రోగులతో మాట్లాడారు. వారికి మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి, ప్రొద్దుటూరులోని స్పెషలిస్ట్ డాక్టర్లకు రెఫర్ చేసి చికిత్సలు అందేటట్లు చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే ఎన్‌సీడీ సర్వే 100 శాతం చేయాలన్నారు. అనంతరం చిన్నచెప్పలి అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ గర్భవతులు, బాలింతలకు అందుతున్న పోషకాహారం, ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్ పంపిణీని పరిశీలించారు. అంగన్వాడీ వర్కర్, ఏఎన్ఎంలు కలసి పోషకాహార దినోత్సవాన్ని జరపాలని సూచించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కిషోర బాలికలకు బాల్య వివాహాల నివారణ, అనీమియా గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాయసంపల్లె మెడికల్ ఆఫీసర్ బ్రహ్మాజీ, ఎంపీహెచ్ఈఓ వెంకటరత్నం, సూపర్‌వైజర్ రాణి, శిరీష, ఆశాలు పాల్గొన్నారు.

నివాస ధృవీకరణ పత్రాలు అందజేయాలి

జమ్మలమడుగు : గండికోట ప్రాజెక్టులో ముంపనకు గురైన మొదటి విడత 14 గ్రామాల ప్రజలు వెంటనే 2004–2007 సంవత్సరాల మధ్య ఉన్నట్లు నివాస ధృవీకరణ పత్రాలైన రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఓటరు కార్డులను వెంటనే కొండాపురం తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని ఆర్డీఓ జి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ముంపువాసులకు ప్రభుత్వం ప్రకటించిన పదిలక్షలలో ఇప్పటి వరకు రూ.6.75లక్షల పరిహారం చెల్లించారు. మిగిలిన రూ.3.25 లక్షలు ప్రభుత్వం చెల్లించేటందుకు సిద్ధమౌతున్న సందర్భంగా ముంపువాసులు తమకు సంబంధించిన ఆధార్‌కార్డులతో పాటు బ్యాంక్ అకౌంట్‌పుస్తకాలు అందజేయాలన్నారు.

పిల్లలు మేజర్లు అయితే వారికి సంబంధించిన పదవ తరగతి మార్కుల జాబితా, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.

ట్రాక్టర్ ప్రమాదంలో కూలీలకు గాయాలు

ముద్దనూరు : మండలంలోని కాండ్లోపల్లె సమీపంలో గురువారం వ్యవసాయ కూలీలతో ప్రయాణిస్తున్న ట్రాక్టర్ ప్రమాదానికి గురైంది. బాధితుల సమాచారం మేరకు.. వేల్పుచెర్ల గ్రామానికి చెందిన సుమారు 12 మంది మహిళా కూలీలు పనుల నిమిత్తం కాండ్లోపల్లెకు ట్రాక్టర్‌లో బయలుదేరారు. అకస్మాత్తుగా ట్రాక్టర్ లిఫ్ట్ లేవడంతో ట్రాలీలో వున్న కూలీలు కిందపడ్డారు. ఇరువురు మహిళలకు స్వల్ప గాయాలుకాగా ఒకరికి కాలు, మరోకరికి చేయి విరిగినట్లు సమాచారం. డ్రైవరు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని కూలీలు తెలిపారు.

హాస్టల్ విద్యార్థులకు టీవీ వితరణ



విద్యార్థులకు ఎల్ఈడీ టీవీని అందిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల రూరల్ : పట్టణంలోని నగరిగుట్ట ఎస్సీ–1 హాస్టల్ విద్యార్థులకు కౌన్సిలర్ కోడి రమణ రూ. 20వేల సొంత నిధులతో ఎల్ఈడీ టీవీని గురువారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చేతులమీదుగా హాస్టల్ వార్డెన్లు రామాంజనేయులు, ప్రసాద్, విక్టర్, విద్యార్థులకు అందించారు. ఎంపీ మాట్లాడుతూ కోడి రమణ దాతృత్వం మరువలేనిదన్నారు. వేసవి కాలంలో కూడా ప్రజల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. సెలవు దినం మాత్రమే టీవీని చూడాలని పిల్లలకు సూచించారు. హాస్టల్‌లో అన్నం, కూరలు సక్రమంగా పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కోళ్ల భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం

● ప్రజా దర్బార్‌లో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల రూరల్ : ప్రజల సమస్యలను పరిష్కరించడమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం పులివెందులలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించడమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని ఎవరూ అధైర్యపడవద్దని.. అందరి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా నిరుద్యో యువత ఉద్యోగాలు కల్పించాలని ఎంపీ దృష్టికి తీసుకరాగా ఆయన అక్కడికక్కడే కొన్నింటిని పరిష్కరించారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ పథకాలు జగనన్న చేపట్టారని.. అందుకు యావత్ భారతదేశం ఏపీ వైపే చూస్తోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని దాదాపు 99 శాతం నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానులు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, అభిమానులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపీకి వినతి :

రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నిషియన్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, జనరల్ అసిస్టెంట్లు అనిల్, అశోక్, వెంకటేష్, రమణ, శైలేశ్వరి, ఉషలు గురువారం జగన్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కలిసి ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రం సమర్పించడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

జూదరుల అరెస్టు

సింహాద్రిపురం : స్థానిక పాత సినిమా హాలు వెనుక వైపు కంపచెట్లలో గురువారం జూదమాడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారివద్దనుంచి రూ.2710 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రోషన్ తెలిపారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న మండల విద్యాశాఖాధికారి గంగిరెడ్డి

చెన్నూరు : స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ద్వారా మంజూరైన పాఠ్యపుస్తకాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి–1 గంగిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు పి.రత్నాదేవిలు విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. నేడు విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తోందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు అందుకున్న విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ఉదయం చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్ధములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వరపేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే ఆసుపత్రిలో 24 గంటలు ఎండోస్కోపీ, కోలనోస్కోపీ పరీక్షలతోపాటు గ్యాస్ట్రబుల్ తీవ్రత తెలుసుకోవడం, చిన్నపిల్లలు నాణేలు, పిన్నులు, సూదులు, ముక్కలు మింగితే తీయడం జరుగుతుందని.. ఎసోఫజిల్ వెరిసెస్‌కు ఎండోస్కోనిక్ బాండిన చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 08568 286189, 9963 170177 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 30 కుటుంబాలు చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : మండలంలోని పోట్లదుర్తిలో వైఎస్సార్ సీపీలోకి 30 కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిల సమక్షంలో చేరారు. వారిని ఎమ్మెల్యే పార్టీ కండవాలు వేసి ఆహ్వానించారు. చేరిన వారిలో ఓబుల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నాగిరెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, నడిపి పుల్లారెడ్డి, చిన్నపుల్లారెడ్డి, గంగిరెడ్డి, పెద్ద గంగిరరెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో దూసుకెళుతున్న పులివెందుల

● 9వ తేదీన సీఎం వైఎస్ జగన్ చేతులమీదుగా ప్రారంభోత్సవాలు



పులివెందులలోని సిటీ ఫారెస్ట్(నగర వనం) ముఖ ద్వారం



గరాండల్ రివర్ ఫేజ్ పనుల కింద ఆట వస్తువులు

పులివెందుల టౌన్ : అభివృద్ధి అంటేనే పులివెందుల.. పులివెందుల అంటేనే అభివృద్ధి అన్న రీతిలో పులివెందుల ముందుకు దూసుకెళుతోంది. ఏ రాష్ట్రంలో ఏ ము ఖ్యమంత్రి చేయని విధంగా పులివెందులలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు మన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. పులివెందులకు ఏదీ తక్కువ కాకుండా ప్రజలకు అన్ని వసతులను కోట్లాది రూపాయలను వెచ్చించి ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపించేలా తీర్చిదిద్దుతున్నారు. పులివెందులలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టారు. పట్టణంలో రూ.16.18కోట్ల వ్యయంతో సిటీ ఫారెస్ట్(నగర వనం), రూ.39 కోట్లతో గరండాల్ రివర్ ఫేజ్–1 పనులు, రూ.3.25 కోట్లతో మున్సిపల్ ఆఫీస్ బిల్డింగ్, రూ.32.82 కోట్లతో వైఎస్సార్ ఐఎస్‌టీఏ(ఇంటిగ్రేటెడ్ స్కిల్ ట్రైనింగ్ అకాడమి), రూ.26.12 కోట్లతో వైఎస్సా ర్ స్పోర్ట్స్ అకాడమిలను.. రూ.117.37 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఈనెల 9వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అలాగే రూ.25 కోట్లతో నిర్మించిన నూటెక్ బయోసైన్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు.



పులివెందులలో ఇంటిగ్రేటెడ్ స్కిల్ ట్రైనింగ్ అకాడమి భవనం



వైఎస్సార్ స్పోర్ట్ అకాడమిలో సమకూరిన హాకీ టర్ఫ్ కోర్టు



వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమి భవనం